సాక్షి ఒడిశా

ఆదివారం । 31 । ఆగస్టు । 2025

దొలైపుట్-సొలప రోడ్డు ధ్వంసం



జయపురం: జయపురం ప్రాంతంలో గత కొద్ది దినాల నుంచి కుండపోత వానలు కురుస్తుండడంతో జయపురం సమితి కలియగాం పంచాయతీ దొలైపుట్, బొడొజివుని పంచాయతీ సొలప గ్రామాలను కలిపే రహ దారి కోరుకుపోయింది. దీంతో సొలప గ్రామం నుంచి పొడైకెల, భాజీగుడ, పూజారిగుడ మొదలగు గ్రా మాలకు నాలుగు చక్రాల వాహనాల రాకపో కలు ఆగిపోతున్నాయి. గ్రామీణ అభివృద్ధి విభాగ జూనియర్ ఇంజినీర్ శశికాంత పాండే రోడ్డును పరిశీలించారు. వాహ నదారులు జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు.

న్యూస్‌రీల్

గంగమ్మ చెంతకు గణనాథులు



నిమజ్జనానికి ఊరేగింపుగా వెళ్తున్న గణనాథుడు

రాయగడ: వినాయక నిమజ్జనాలు ప్రారంభమ య్యాయి. గంగమ్మ ఒడిలోకి గణనాథులు చేరు కుంటున్నారు. స్థానిక బాలాజీనగర్‌లోని కల్యా ణ వేంకటేశ్వర ఆలయంలో ఉత్కళ బ్రాహ్మణ సేవా సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక ఉత్సవాలు శనివారంతో ముగిశా యి. ఈ సందర్భంగా గణనాథుని ఊరేగింపు గా తీసుకెళ్లిన సభ్యులు స్థానిక నాగావళి నదిలో నిమజ్జనం చేశారు. అలాగే పట్టణంలోని పలు ప్రాంతాల్లో మూడు రాత్రులు పూజలను నిర్వ హించిన గణనాథులకు నిమజ్జనాలు చేస్తు న్నారు.

ఇళ్లలోకి మురుగు, వర్షం నీరు



పట్టణ రోడ్డుపై పారుతున్న నీరు

జయపురం: జయపురం పట్టణంలో వర్షపు నీరు, మురుగునీరు ఇళ్లలోకి పారుతోందని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏమైందని పట్టణ ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీపై కలెక్టర్ దృష్టి సారించటం లేదని, ముఖ్యమంత్రి మోహన్ మఝి ప్రత్యేక దృష్టి సారించాలని సీనియర్ పాత్రికేయుడు, సమాజ సేవకుడు నరశింగ చౌధురి సీఎంకు లేఖ రాశారు. జయపురం మున్సిపాలిటీలో పర్మినెంట్ కార్యనిర్వాహక అధికారి లేకపోవ టం వల్ల తాత్కాలిక అధికారులు అండర్ గ్రౌం డ్ డ్రైనేజీపై దృష్టి సారించడం లేదన్నారు. 2009లో బీజేడీ, బీజేపీ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న సమయంలో జయపురం అం డర్ గ్రౌండ్ డ్రైనేజ్ కోసం రూ.2 కోట్లు మం జూరు చేశారని, ఆ డబ్బు సరిపోదని జయపురం మున్సిపాలిటీకి సెవరేజ్ బోర్డు రిటన్ చేసిందని, తర్వాత ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో పనులు ఆగిపోయాయ న్నారు. వానలకు పరిస్థితి అధ్వానంగా మారు తోందని అండర్ గ్రౌండ్ డ్రైనేజీపై దృష్టి సారిం చాలని కోరారు.

విజిలెన్స్ కేసులో జూనియర్ ఇంజినీర్‌కు జైలుశిక్ష

పర్లాకిమిడి: గజపతి జిల్లాలో గ్రామీణ తాగు నీరు, శానిటేషన్ డివిజన్‌లో జూనియర్ ఇంజినీ ర్‌గా పనిచేసిన అరున్ జెన్నా రెండేళ్ల కిందట విజిలెన్స్ అధికారుల వలలో పడ్డాడు. ఆయ నకు ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్టు గుర్తించిన విజిలెన్స్ అధికారులు కేసు పెట్టారు. ప్రస్తుతం ఆయన మయూర్‌భంజ్ జిల్లా సర్వ శిక్షా అభియాన్‌లో జిల్లా ప్రాజెక్టు కోఆర్డినే టరుగా పనిచేస్తున్నారు. ఆయనపై ఉన్న విజిలెన్సు కేసులు విచారించిన బరిపద విజి లెన్సు స్పెషల్ జడ్జి రెండేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.పదివేల జరిమానా విధిస్తున్నట్టు తీర్పు చెప్పారు. అరుణ్ కుమార్ జెన్నాను ప్రభుత్వ విధుల నుంచి బహిష్కరించాలని సంబంధిత ప్రభుత్వ శాఖకు విజిలెన్స్ అధికారులు సిఫా రసు చేశారు. ఈ కేసులో విజిలెన్స్ అధికారి బాలసోర్ నరేంద్ర బెహారా అప్పట్లో కేసు ఫైల్ చేయగా, స్పెషల్ పీసీ బరిపద సంతును దాస్ ప్రాసిక్యూషన్ చేశారు.


చెట్టును ఢీకొన్న బైక్



కలిమెల ఆరోగ్య కేంద్రం వద్ద నరేష్ మృతదేహం

మల్కన్‌గిరి: మల్కన్‌గిరి జిల్లా పోడియా-కలి మెల సమితి మధ్య రహదారిలో శనివారం ఓ యువకుడు బైక్‌తో చెట్టును ఢీకొని మృతి చెం దాడు. కలిమెల సమితి ఉండ్రుకొండ పంచా యతీలో ఏదో పని మీద వచ్చి తిరిగి ఎంవీ 58 గయరామాం గ్రామానికి వెళ్తున్న నరేష్ సర్దార్ అనే యువకుడు బైక్‌తో చెట్టును ఢీకొన్నాడు. స్థానికులు చూసి ఆస్పత్రికి తరలిస్తుండగా దారిలో మృతి చెందాడు. కలిమెల పోలీసులు విషయం తెలుసుకుని ఆరోగ్య కేంద్రం వద్దకు చేరుకుని ఐఐసీ ముకుందోమేల్కు కేసు నమోదు చేసి కుటుంబ సభ్యులకు సమా చారం ఇచ్చారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగి స్తామని పోలీసులు తెలిపారు.

గజగజ



- ఒడిశాలో దేశంలోనే అత్యధికంగా ఏనుగుల మరణాలు
- విద్యుత్ షాక్‌తో ఎక్కువ దుర్ఘటనలు

భువనేశ్వర్: రాష్ట్రంలో గజరాజులకు విద్యుత్ షాక్ తగులుతోంది. తరచూ ఈ విచారకర సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. పెద్ద సంఖ్యలో ఏనుగులు దుర్మరణం పాలవుతున్నాయి. ఈ సం ఖ్య జాతీయ స్థాయిలో అత్యధికంగా కొనసాగుతోం ది. సంబల్‌పూర్, కటక్, గజపతి, ఢెంకనాల్, అం గుల్, కెంజొహర్ వంటి జిల్లాల్లో విద్యుదాఘాతం కారణంగా పెద్ద సంఖ్యలో ఏనుగులు చనిపో తున్నాయి.

కొన్ని సార్లు వేటగాళ్లు పన్నిన విద్యుత్ షాక్ వ్యూహంతో మరికొన్ని సందర్భాల్లో విభాగం నిర్ల క్ష్యపు చర్యలతో వేలాడిన విద్యుత్ తీగల తాకిడితో గజరాజులు కుప్ప కూలుతున్నాయి. ప్రతి సం వత్సరం ఈ సంఖ్య పెరుగుతోంది. గత 6 సంవత్స రాల గణాంకాలు పరిశీలిస్తే రాష్ట్రంలో 104 ఏను గులు విద్యుదాఘాతం కారణంగా మరణించాయి. 2019-20లో 9 ఏనుగులు మరణించగా, 2020-21లో 8 ఏనుగులు, 2021-22లో 13, 2022-23లో 26, 2023-24లో 15 మరియు 2024-25లో 33 ఏనుగులు మరణించాయి. దేశం లో మరే రాష్ట్రంలోనూ ఇంత పెద్ద సంఖ్యలో ఏనుగులు చనిపోలేదని సమాచారం.

మానవ, గజరాజుల సంఘర్షణ

రాష్ట్రంలో ఏనుగుల దుర్మరణం తరహాలో మాన వులు, ఏనుగుల సంఘర్షణలో అవాం ఛనీయ సంఘటనలు అధికంగా కొన సాగుతున్నాయి. 2019-20, 2024-25 మధ్య రాష్ట్రంలో మానవ, ఏనుగుల ఘర్షణల్లో అత్యధిక ఏనుగులను కోల్పోయిం ది. ఒడిశాలో 144 ఏనుగులు మరణిం చగా అస్సాం (113), తమిళనాడు (79), కర్ణాటక (67), పశ్చిమ బెంగాల్ (45), ఛత్తీస్‌గఢ్ (43) మరియు జార్ఖం డ్ (39)లలో ఇది తక్కువగా ఉంది. ప్రాజెక్ట్ ఎలిఫెంట్ డైరెక్టర్ రమేష్ కుమార్ పాండే ప్రకారం, మానవ-ఏను గుల ఘర్షణలు ఇప్పుడు మొత్తం దేశానికి ఆందోళన కలిగించే అంశంగా మారాయి. ఏనుగులు ప్రధానంగా విద్యుదాఘాతం, రైలు ప్రమాదాలు, విష ప్రయోగం, వేట కారణంగా మరణిస్తున్నాయి. ఈ నాలుగు కారణాల వల్ల ఏను గులు ప్రధానంగా మరణిస్తుండగా, ఒడిశాలో విద్యుదాఘాతం అత్యంత ఆందోళనకరంగా ఉంది. పశ్చిమ, దక్షిణ, మధ్య ఒడిశాలో విద్యుదాఘాతం కారణంగా అధికంగా ఏనుగులు మరణిస్తున్నాయి. రైలు ప్రమాదాలు అదుపులో ఉన్నాయి. గత 6 ఆర్థిక సంవత్సరాల్లో, ఒడిశాలో వరుసగా 1, 4, 3, 3, 5, 3 ఏనుగులు రైలు ప్రమాదాల్లో మరణిం చాయి. అయితే, గత 6 సంవత్సరాలలో విష ప్రయోగం కారణంగా ఏనుగుల మరణాలు నమోదు కానట్లు ఆయన స్పష్టం చేశారు. వేటగాళ్ల కారణంగా కొన్ని ఏనుగులు ప్రాణాలు కోల్పో యాయి.

ఆరేళ్లలో..

రాష్ట్రంలో మానవ మరణాలలో కూడా ఒడిశా అగ్రస్థానంలో ఉంది. గత 6 ఏళ్లలో 2021-22 ఆర్థిక సంవత్సరం మినహా మిగతా అన్ని సంవత్సరాల్లో ఒడిశాలో ఏనుగుల దుర్మరణాలు దేశంలో అగ్ర స్థానంలో నిలిచాయి. 2019-20లో ఒడిశాలో 117 మంది ప్రాణాలు కోల్పోగా, 2020-21లో 93 మంది, 2021-22లో 112 మం ది, 2022-23లో 148 మంది, 2023-24లో 154 మంది, 2024-25లో 143 మంది మరణించారు. 2021-22లో జార్ఖండ్‌లో 133 మంది ప్రాణాలు కోల్పోయారని, ఇది 2024-25లో 81కి తగ్గిందని పాండే తెలిపారు. ఈ పరిస్థితి నివారణకు రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు వివ రించారు.

మారుమూల ప్రాంతాల్లో అధికారి పర్యటన



నడుచుకుంటూ సకట గ్రామానికి వెళుతున్న ఖిముండొ



రహదారి సౌకర్యం లేని బొడొడెంగుణి గ్రామానికి బైక్‌పై వెళుతున్న ఖిముండొ



నిర్మాణ దశలో నిలిచిపోయిన ఇళ్లను పరిశీలిస్తున్న దృశ్యం

రాయగడ: జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి అక్షయ కుమార్ ఖిముండొ జిల్లాలోని మునిగుడ సమితి మునిఖాల్ పంచాయతీలోని అత్యంత మారుమూల ప్రాంతాల్లో శుక్రవారం పర్యటించారు. పంచాయతీ పరిధిలో గల బొడొ డెంగుని, శకట తదితర గ్రామాల్లో పర్యటిం చారు. సరైన రహదారులు లేని ఈ గ్రామాల్లో ఆయన కొంత దూరం కాలినడకన మరికొంత దూరం బైక్‌పై ప్రయాణించి ప్రజలతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఈ గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా ఎంతమం దికి ఇళ్లు మంజూరయ్యాయి. వాటిని ఎంతమం ది లబ్ధిదారులు పొందారు అన్న వివరాలను ఆయన సంబంధిత శాఖ అధికారులను తన వెం ట తీసుకుని వెళ్లి వివరాలను సేకరించారు. అం తకు ముందు మునిఖొల్ పంచాయతీ కార్యాల యంలో సర్పంచ్, సమితి సభ్యులు, పంచాయతీ అధికారి తదితరులతో సమవేశమై పంచాయి తీలో జరగుతున్న అభివృద్ధి పనులకు సంబం ధించి సమీక్షించారు.

• కొట్టుకుపోయిన కల్వర్టు



దొండిబడి- చికాపూర్‌ల రహదారిలో వర్షాలకు కొట్టుకు పోయిన కల్వర్టు

జయపురం: జయపురం సబ్‌డివిజన్ బొయిపరి గుడ సమితిలో కుండపోత వర్షాలకు ఒక కల్వర్టు కొట్టుకు పోయింది. సమితిలో 25 గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వారు కొట్టుకుపోయిన కల్వర్టు ప్రాంతంలో కొన్ని ఇనుప పైపులను వేసి వాటిపై వెళ్తున్నారు. ఆ కల్వర్టు మూడేళ్ల కిందట బొయిపరిగుడ సమితి దండాబడి నుండి చికాపూర్ వరకు ప్రధాన మం త్రి షడక్ పథకంలో వేశారు. అయితే గత కొద్ది దినాలుగా ఎడతెరిపి లేకుండా కుండపోతగా వర్షాలు పడటంతో కల్వర్టు కొట్టుకుపోయిందని ప్రజలు తెలిపారు. నిర్మాణంలో నాణ్యత లేక పోవడం వల్ల కల్వర్టు కొట్టుకుపోయిందన్నారు. ఈ విషయం దొండాబడి సర్పంచ్ చెండియ ఖిో దృష్టికి కొంత మంది జర్నలిస్టులు తీసుకువెళ్లగా గతంలో రెండు సార్లు కల్వర్టు డ్యామేజ్ అయింద ని, తాను సొంత డబ్బుతో మరమ్మతు చేయిం చానని వెల్లడించారు. అనేక సార్లు ఆర్‌డీ అధికా రులకు తెలిపినా పట్టించుకోవటం లేదని వెల్ల డించారు.

• హోంగార్డు సాహసం



అగ్ని మంటలలో హోటల్



హోం గార్డు ఎ.మహేష్



గ్యాస్ సిలెండర్ల గది తలుపు తీయడానికి ప్రయత్నం చేస్తున్న హోం గార్డు మహేష్

కొరాపుట్: హోంగార్డు ధైర్య సాహసంతో పెద్ద అగ్ని ప్రమాదం తప్పింది. నబరం గ్‌పూర్ జిల్లా కేంద్రం మెయిన్ రోడ్డులోని మా బం డారు ఘరణి శక్తి పీఠం వెనక రోడ్డులో పూజా హోటల్‌లో పెద్ద అగ్ని ప్రమాదం సంభవించింది. ఇది గమనిం చిన హోటల్‌లో ఉన్న ప్రజలు బయటకు పరుగులు తీశారు. వంట గది నుంచి మంటలు ఎగబడి మెదటి అంతస్తుకి పాకాయి. మెదటి అంతస్తులోని గదిలో గ్యాస్ సిలెండర్లు ఉన్నాయని సిబ్బంది కేకలు వేశారు. దాంతో స్థానికులు కూడా భయపడి ఆ ప్రాంతానికి దూరంగా వెళ్లిపోయారు. ఇది గమనిం చిన ఆ ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న హోం గార్డు ఎ.మహేష్ సంఘటన స్థలానికి చేరుకుని మంటలు ఆర్పడానికి ప్రయత్నించాడు. అంతలో అగ్ని మాపక సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. అప్పటికే సిలెండర్లు ఉన్న గదికి మంటలు అంటుకు న్నాయి. దీంతో మహేష్ తన ప్రాణాలు లెక్క చేయ కుండా గది తలుపులు తీసి అగ్ని మాపక సిబ్బందిని లోపలకు తీసుకెళ్లి సిలిండర్ల వరకు మంటలు వ్యాపించకుండా చేశాడు. ప్రాణాలు పణంగా పెట్టి ప్రమాదం తప్పించిన మహేష్‌ని జిల్లా వాసులు అభినందనలతో ముంచెత్తారు.

వలస కార్మికుల ఆచూకీ తెలపండి



రునామాఝి



తసీల్ మాఝి

రాయగడ: ఉపాధి కోసం పొరుగు రాష్ట్రం వెళ్లిన ఇద్దరి వలస కార్మికుల ఆచూకీ తెల పాలని బాధిత కుటుంబాలు జిల్లాలోని టికిరి పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఈ మేరకు దర్యాప్తు చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. కాసీపూర్ సమితి టికిరి పంచాయతీ పరి ధిలోని తుటిబార్ గ్రామానికి చెందిన రునా మాఝి, అభి జొడియా, గోరఖ్‌పూర్ గ్రామానికి చెందిన నాభి మాఝి, పితాజొడి గ్రామానికి చెందిన తసీల్ మాఝి, దొరాగుడ గ్రామానికి చెందిన భాస్కర జొడియాలు ఈనెల 21వ తేదీన పొరుగు రాష్ట్రమైన ఆంధ్ర ప్రదేశ్‌లోని అనకాపల్లికి ఉపాధి కోసం వెళ్లారు. ఈ క్రమంలో అనకాపల్లిలోని ఒక కెమికల్ ఫ్యాక్టరీలో పనులకు చేరారు. కంపె నీలో కెమికల్స్ కారణంగా తాము అనారో గ్యానికి గురవుతున్నామని అంతా కలిసి తిరిగి స్వగ్రామానికి చేరుకునేందుకు పయనమ య్యారు. అయితే వీరిలో రునా మాఝి, తసీల్ మాఝిలు రాయగడ స్టేషన్‌లో దిగి ఎటువెళ్లారో తెలియకపోవడంతో తోటి స్నేహి తులు తమ గ్రామానికి వెళ్లి విషయాన్ని తెలి యజేశారు. దీంతో బాధిత కుటుంబీకులు ఈ మేరకు వారి ఆచూకీ తెలపాలని కోరుతూ ఫిర్యాదు చేశారు.

• లక్ష దూర్వాల పూజలు



పూజల్లో పాల్గొన్న మహిళలు

రాయగడ: వినాయక ఉత్సవాల్లో భాగంగా స్థానిక న్యూకాలనీలోని వినాయక చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక పూజల్లో భాగంగా శనివారం లక్ష దూర్వాల (గరిక) పూజలను నిర్వహించారు. ప్రముఖ వేద పండితులు రేజేటి శ్రీనివాస్ శర్మ, రేజేటి శ్రీరామ శర్మ ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో ట్రస్టు చైర్మన్ నరేన్ కుముందాన్ దంపతులు, కుటుంబీకులతో పాటు మహిళలు పెద్ద సం ఖ్యలో పాల్గొన్నారు.

జర్నలిస్ట్‌పై హత్యాయత్నం



గాయాలపాలైన పాత్రికేయుడు సుమిత్ కుమార్ గంటో



నిందితుడు హరేకృష్ణ బెహరా

కొరాపుట్: మద్యం మత్తులో జర్నలిస్ట్‌పై హత్యా యత్నం జరిగింది. శనివారం వేకువజామున నబ రంగ్‌పూర్ జిల్లా పపడాహండి సమితి కేంద్రంలో ఒక టీవీ చానల్ జిల్లా ప్రతినిధి సుమిత్ కుమార్ గం టోపై అదే గ్రామానికి చెందిన హరేకృష్ణ బెహరా కత్తితో దాడి చేశాడు. దీంతో ప్రాణ భయంతో సుమిత్ పరుగులు తీశాడు. ఇది చూసిన స్థానికులు నిందితుడు హరేకృష్ణను బంధించారు. స్థానికుల సమాచారంతో పోలీసులు సుమిత్‌ను పపడాహండి సమితి కేంద్ర ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో నబరంగ్‌పూర్ జిల్లా కేం ద్ర ఆస్పత్రికి తరలించారు. శరీరం లోపల రక్తస్రావం ఎక్కువగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు విశాఖపట్నంలోని ప్రైవేట్ ఆస్పత్రి తరలిం చారు. మరోవైపు స్థానికుల దాడితో నిందితుడు హరేకృష్ణ తీవ్రంగా గాయపడడంతో పోలీసులు అతడిని కూడా ఆస్పత్రిలో చేర్పించారు. నిందితుడు గత కొద్దిరోజులుగా మతిస్థిమితం లేకుండా మద్యం మత్తులో గొడవలకు దిగుతున్నాడని స్థానికులు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి



మాధవ సాబొరొ (ఫైల్)



ఆందోళనకారులతో మాట్లాడుతున్న ఐఐసీ కుహరో

రాయగడ: విధులు ముగిం చుకొని ఇంటికి వెళ్తున్న కాని స్టేబుల్ మాధవ సాబొరొ (36) రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన ఘటన జిల్లాలోని గుణుపూర్‌లో ఘ టన చోటు చేసుకుంది. గుణు పూర్ బైపాస్ రోడ్డు నిర్మాణం లో భాగంగా విద్యుత్ స్తం భాన్ని బైకుతో ఢీకొనడంతో తీవ్రగాయాల పాలయ్యాడు. సమాచారం తెలుసు కున్న పోలీసులు, స్థానికులు గుణుపూర్ సబ్ డివిజన్ హాస్పిటల్‌కు చికిత్స కోసం తరలించారు. అయితే పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం బరంపురం తరలించగా చికిత్స పొం దుతూ మృతి చెందాడు. ఇదిలా ఉండగా బైపాస్ రోడ్డు పనులు ఎక్కడబడితే అక్కడే గుంతలు చేసి పనులు నత్తనడకన కొనసాగిస్తుండడంతో తరచూ ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థాని కులు ఆందోళన చేపట్టారు. దీంతో గుణుపూర్ ఆదర్శ పోలీస్‌స్టేషన్ ఐఐసీ కేకేబీకే కుహరో సంఘటన స్థలా నికి చేరుకొని ఆందోళనకారులకు నచ్చజెప్పారు.

ఉత్సాహంగా స్వపరిపాలన దినోత్సవం

- అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



చిన్నారుల ఒడిస్సీ నృత్యప్రదర్శన



సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తున్న మమత గౌడో, సబ్ కలెక్టర్ అభిషేక్ తదితరులు



ఆదివాసీల నృత్య ప్రదర్శన



చిన్నారులచే కరాటే విన్యాసాలు

రాయగడ: జిల్లాలోని గుణుపూర్ మున్సిపాలిటీ యంత్రాంగం ఆధ్వర్యంలో స్వపరిపాలన దినోత్స వాన్ని రెండు రోజులుగా ఉత్సాహంగా నిర్వహిస్తు న్నారు. ఇందులో భాగంగా శనివారం పథోత్సవాల పేరిట నిర్వహించిన వివిధ సాంస్కృతిక ప్రదర్శ నలు ఆహూతులను అలరించాయి. మెయిన్ రోడ్డు వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికలో ఆదివాసీ సంస్కృతికి అద్దం పట్టే నృత్యాలు, ఒడిస్సీ నృత్య ప్రదర్శనలతో పాటు చిన్నారులతో కరాటే విన్యా సాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఆదివారం జరగనున్న స్వపరిపాలన దితోత్సవ వేదికలను కొత్త బస్టాండు వద్ద ఘనంగా జరుపుకునేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ మమత గౌడో, వైస్ చైర్మన్ శివకుమార్ గౌడవ, సబ్ కలెక్టర్ దుదూల్ అభిషేక్ అనిల్ పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

రైతులకు ఎరువులు అందడం లేదు



వ్యవసాయాధికారులతో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ

సోంపేట: మండలంలో రైతులకు సకాలంలో రసాయన ఎరువులు అందడం లేదని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. వ్యవసాయ సహాయ సంచాలకులు భవానీ శంకరరావు, వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తితో మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సమీక్ష నిర్వహించారు. మండలంలోని రైతులకు ఎరువులు అందడం లేదని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు చెబుతున్నారని పేర్కొన్నారు. అధికారులు స్పందించి ఎరువులు అందజేయాలని కోరారు. వ్యవసాయాధికారులు మాట్లాడుతూ ఎరువులు వచ్చే వారంలో మండలానికి అవసరమైనంత చేరుకుంటాయని తెలియజేశారు. ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ తదితరులు ఉన్నారు.

గంబూషియాతో దోమల లార్వాకు చెక్



ఇంద్రపుష్కరిణిలో గంబూషియా చేపలను విడిచిపెడుతున్న కలెక్టర్, డీఎంహెచ్‌ఓ

అరసవల్లి: జిల్లాలో దోమల వ్యాప్తి నియంత్రణలో భాగంగా నీటితో నిండిన చెరువుల్లో దోమల ఉత్పత్తి కేంద్రాలైన లార్వాలను తినేసే గంబూషియా చేపలను విడిచిపెట్టనున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఆయన శనివారం ఉదయం అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామి వారి ఆలయంలో ఇంద్ర పుష్కరిణిలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ కె.అనితతో కలిసి గంబూషియా చేపలను విడిచిపెట్టారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో 5 లక్షల గంబూషియా చేపలను సిద్ధం చేశామని, జిల్లాలో మొత్తం 165 టీమ్‌లతో అన్ని చెరువుల్లోనూ వీటిని విడిచిపెట్టేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ కెఎన్‌వీడీవీ ప్రసాద్, డీఎంహెచ్‌ఓ అనిత, జిల్లా మలేరియా నియంత్రణ అధికారి పీవీ సత్యనారాయణ, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్, అరసవల్లి యూపీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ బి.సాయిదివ్య తదితరులు ఉన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ముమ్మరం

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లాలో గల 6,51,717 పాత రేషన్ కార్డుల స్థానంలో కొత్తగా క్యూ ఆర్ కోడ్ ఆధారిత రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ఆగస్టు 25 నుంచి ప్రారంభమైందని, ఈ పంపిణీ సెప్టెంబర్ 15 వరకు కొనసాగుతుందని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ శనివారం ఓ ప్రకటనలో తెలిపా రు. సంబంధిత కార్డుదారులు తమ రేషన్ షాప్ పరిధిలోని సచివాలయ సిబ్బంది లేదా రేషన్ డీలర్ ద్వారా బయోమెట్రిక్ విధానంలో కార్డు లు తీసుకోవాలని సూచించారు. ఈ-కేవైసీ చే యించుకోకుంటే ఇతర ప్రభుత్వ పథకాలు వర్తించవని ఆయన స్పష్టం చేశారు. అలాగే వాణిజ్య అవసరాలకు తప్పనిసరిగా వాణిజ్య గ్యాస్ సిలిండర్లను మాత్రమే వాడాలని సూచించారు.

రుషికొండపై చేసిన విమర్శలు గుర్తున్నాయా..?

- చంద్రబాబు, పవన్ డ్రామాలు కట్టిపెట్టాలి
- స్టీల్‌ప్లాంట్ ప్రైవేటు పరం కాకుండా చూడాలి
- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట:

ప్రజా సమస్యలు పట్టించుకోకుండా కూటమి నాయకులు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, విశాఖ వచ్చిన కూటమి నాయకులు మరోసారి దీన్ని రుజువు చేశారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను విభాగాలుగా విభజించి ప్రైవేటీకరణ చేస్తున్నారని, దీనిపై కూటమి నాయకులు స్పందించలేదని తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌పై ఎన్నికల ముందు అనేక హామీలిచ్చిన నాయకులు ఇప్పుడు పెదవి విప్పాలన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ ఒకే విధానంపై ఉందని గుర్తు చేశా రు. ఆనాడే అసెంబ్లీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేశామన్నారు. విశాఖ ప్రజలు కూటమి నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రుషికొండ భవనాలపై విషం కక్కిన నాయకులు ఇప్పుడు వాటిని వాడుకోవడానికి పోటీ పడుతున్నారని తెలిపారు. అప్పట్లో జగన్ ప్యాలెస్ అంటూ దుష్ప్రచారం చేసి, ఇప్పుడు భవనాల వద్ద ఫొటోలు దిగుతున్నారని విమర్శించారు. జగన్ ప్యాలెస్ అన్న నాయకులు జీఓలో ఎందుకు అలా పెట్టలేదని ప్రశ్నించారు.

ఎరువుల సరఫరా ఏకపక్షం

- కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులు
- రైతన్నకు తప్పని ఎరువు కష్టాలు

ఆమదాలవలస రూరల్:

అన్నదాతకు అందాల్సిన ఎరువులు పక్కదారి పడుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎరువుల సరఫరా ఏకపక్షంగా జరుగుతోందన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి. అధికార పార్టీ నాయకుల చేతుల్లోకి ఎరువులు చేరడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకే పూర్తిగా ఎరువులు అందే పరిస్థితి ఏర్పడింది. దీనిపై జిల్లా అధికారులు కూడా ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. తొలిదశలో రైతు సేవా కేంద్రాల ద్వారా కొంత సరఫరా చేసినా ఆ తర్వాత మొత్తం ఎరువులు వ్యాపారులకు అందించటంతో ఎరువు కరువుగా మారింది.

గగ్గోలు పుట్టిస్తున్న ధరలు

ఎరువుల వ్యాపారులు అధికార పార్టీ నాయకులు అండదండలతో కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్న సంగతి చాలా చోట్ల బయటపడింది. ఒక యూరియా బస్తాపై రూ. 100 నుంచి రూ.150 వరకు అదనంగా తీసుకుంటున్నారు. కాంప్లెక్స్ ఎరువులపైనా ఇదే స్థాయిలో దోపిడీ జరుగుతోంది. ముఖ్యంగా ఆమదాలవలసలో రైల్వేగూడ్స్ షెడ్ ఉండటం, ఇందుకు దగ్గరలో గోదాంలు కూడా ఉన్నందున వ్యాపారుల వ్యాపారం మూడుపువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోంది. ఇంత అక్రమాలు జరుగుతున్నా ఇక్కడ అధికారులు కనీసం తనిఖీ చేసేందుకైనా ముందుకు రావడం లేదు. నిఘా విభాగం సైతం నిద్ర నటిస్తోంది.



ఆమదాలవలస రైల్వే ప్లాట్‌ఫారం వద్ద అక్రమంగా తరలించేందుకు వేసిన ఎరువుల నిల్వలు

తప్పని నిరీక్షణ

బూర్జ: మండలంలో గల నీలాదేవిపురం (నీలంపేట) గ్రామ రైతు సేవా కేంద్రానికి ప్రభుత్వం నుంచి శనివారం 222 బస్తాల యూరియా వచ్చింది. నీలాదేవిపురంతో పాటు వావాం, ఉవ్వపేట, బూర్జ నుంచి రైతులు రావడంతో తోపులాట జరిగింది. అధికారులు పోలీసు సహాయం కోరడంతో ఎస్‌ఐ ఎం.ప్రవల్లిక సిబ్బందితో రైతులను క్యూలో నిలబెట్టారు.



నీలాదేవిపురంలో యూరియా కోసం రైతు సేవా కేంద్రం ఎదురుగా నిరీక్షిస్తున్న రైతులు

ప్రభుత్వం విఫలమైంది..



రైతులకు ఎరువులు అందించడంలో ప్రభుత్వం విఫలమైంది. అధికార పార్టీ నాయకులు తమ ఇళ్లలో ఎరువులు ఉంచుకుని వారికి కావాల్సిన వారికే ఇచ్చారు. అధికారులు కూడా వారికి వంత పాడారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలి.

– చింతాడ రవికుమార్, ఆమదాలవలస వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త

కొంప ముంచేశారు



రైతులకు ఎరువుల కొరత రావటం చాలా బాధాకరం. చాలా గ్రామాల్లో ఇప్పటికీ ఎరువులు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

– బొడ్డేపల్లి కృష్ణారావు, రైతు, ఇసకలపేట గ్రామం, ఆమదావలస మండలం

టెక్కలిపట్నం గ్రామ సచివాలయం వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతులు



యూరియా కోసం పాట్లు

పలాస: పలాస మండలం టెక్కలిపట్నం గ్రామ సచివాలయం వద్ద రైతులు శనివారం యూరియా కోసం ఎగబడ్డారు. ఒక రైతుకు ఒకే బస్తా ఇస్తుండటంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై పలాస ఎ.డి.ఎ రామారావును వివరణ కోరగా పలాస డివిజన్‌కు మొత్తం 19 టన్నుల యూరియా వచ్చిందని, సగానికి పైగా ఇప్పటికే అందజేశామన్నారు. ఒక ఎకరాకు అరబస్తా మాత్రమే ఇస్తున్నామని, రెండు దఫాలుగా ఒక బస్తా ఇస్తున్నామని ఇది ప్రభుత్వం నిబంధన అని చెప్పారు.

కాశీనగర్‌లో న్యాయ చట్టాలపై అవగాహన



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న వారణాసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దిలీప్‌కుమార్

పర్లాకిమిడి: కాశీనగర్‌లో వారణాసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం జిల్లా న్యాయ సేవా ప్రాధికరణ ఆధ్వర్యంలో దైనందిన చట్టాలు, వాటి అమలుపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా కోర్టు డీఎల్ఎస్ఏ కార్యదర్శి బిమల్ రవుళో ప్రారంభించగా, బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాది గుమ్ముడు చిట్టిబాబు, అసిస్టెంటు బ్లాక్ విద్యాధికారి నర్మదా దాస్, వారణాసి ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆర్.దిలీప్‌కుమార్ తదితరులు హాజరయ్యారు. విద్యార్థులకు చట్టాలు, వాటి అమలు, యుక్త వయస్సు వచ్చిన విద్యార్థినులు ఎదుర్కొనే సమస్యలు, సమాజంలో చట్టాలు వాటి పరిధిని కూలంకషంగా వివరించారు.

20 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేత



మొక్కలను అందుకుంటున్న హైటెక్ చైర్మన్ తిరుపతి పాణిగ్రాహి

పర్లాకిమిడి: హైటెక్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ తిరుపతి పాణిగ్రాహి మణిపూర్ రాష్ట్రం తోబాల్ జిల్లాలో పర్యటించి అక్కడ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 20 మంది ఇంజినీరింగ్, మెడికల్ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు అందజేశారు. 2025–26 విద్యా సంవత్సరంలో 50 మెడికల్ సీట్లు ప్రభుత్వ ఆదేశాలతో పెంచి ఉచిత విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలియజేశారు. అనంతరం రెండు రోజుల పాటు మణిపూర్‌లో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించి అనేక మంది రోగులకు ప్రాథమిక చికిత్స అందజేశారు. కార్యక్రమంలో పర్లాకిమిడి ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రాహి కూడా పాల్గొన్నారు. మణిపూర్ గ్రామస్థులు అక్కడ పండిస్తున్న వివిధ రకాల పండ్లు, మొక్కలను హైటెక్ చైర్మన్ తిరుపతి పాణిగ్రాహికి అందజేశారు. విద్యాసంస్థల డైరెక్టర్లు రాకేష్ పాణిగ్రాహి, ధృత్తిమోక్ష పాణిగ్రాహిలు ఉన్నారు.

బార్లకు ముగిసిన డ్రా

- ఐదు బార్లకు లైసెన్సులు కేటాయింపు
- దరఖాస్తులు ఎక్కువగా పడక వెలవెలబోయిన అంబేడ్కర్ ఆడిటోరియం

శ్రీకాకుళం క్రైమ్ : ఎక్సైజ్ శాఖ బార్ పాలసీలో భాగంగా జిల్లాలో ఐదు బార్లకు లాటరీ పద్ధతిన లైసెన్సుదారులను అధికారులు నిర్ణయించారు. శనివారం ఉదయం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాలతో డీఆర్‌ఓ ఎం.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని అంబేడ్కర్ ఆడిటోరియంలో టోకెన్ డ్రా పద్ధతిన లాటరీ ప్రక్రియ ప్రారంభమైంది. సంబంధిత విభాగం నుంచి జిల్లా డిప్యూటీ కమిషనర్ దోసకాయల శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా ఎ క్సైజ్ అధికారి సీహెచ్ తిరుపతినాయుడు దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ శ్రీకాకుళం కార్పొరేషన్, పలాస–కాశీబుగ్గ, ఆమదాలవలస, ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధిలో జనరల్ కేటగిరీలో 17 బార్లకు గాను, రిజర్వ్ కేటగిరీలో (గీతకులాలవారికి) 2 బార్లకు గాను దరఖాస్తులు కోరగా 22 దరఖాస్తులే వచ్చాయన్నారు. ఆమదాలవలస, ఇచ్ఛాపురంలో ఒక్క దరఖాస్తు కూడా పడకపోగా, శ్రీకాకుళంలో 3 జనరల్ కేటగిరీ, ఒక రిజర్వ్ కేటగిరీ (శ్రీశయన)కి, పలాస–కాశీబుగ్గలో ఒక రిజర్వ్ (సొండి) కేటగిరీకి దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ విధంగా చూసుకుంటే శ్రీకాకుళంలో 16 దరఖాస్తులు రాగా, పలాసలో ఆరు వచ్చాయని, ఒకే వ్యక్తి నాలుగు దరఖాస్తులు వేసిన సందర్భాలు రెండు చోట్ల ఎదురయ్యాయన్నారు.



డ్రా తీస్తున్న డీఆర్వో వెంకటేశ్వరరావు, పక్కనే డిప్యూటీ కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి

వెలవెలబోయిన ఆడిటోరియం..

బార్ల లైసెన్సు డ్రాలో దరఖాస్తుదారులకంటే ఎక్సైజ్ సిబ్బందే ఎక్కువ ఉండటం గమనార్హం. కూటమి పార్టీలకు చెందిన మ ద్యం సిండికేట్ ముందస్తుగా వేసుకున్న ప్రణాళికతోనే టెండర్లు వేయకుండా బ్లాక్‌మెయిలింగ్‌కు దిగాయని పలువురు చర్చించుకుంటున్నారు. అందుకే ఆమదాలవలస, ఇచ్ఛాపురం, కాశీబుగ్గల్లో జనరల్‌లో ఒక్క అప్లికేషన్ కూడా రాలేదన్నారు. పడని వాటికి తర్వాత మళ్లీ నోటిఫికేషన్ ఇస్తామని అధికారులు చెబు తున్నా టీడీపీ నాయకులు టెండర్లు వేయకుండానే తక్కువ డిపాజిట్లతో దక్కించుకోవాలన్న కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తోంది.

అదృశ్యమైన వ్యక్తి శవమై తేలాడు..



శ్రీనివాసరావు (ఫైల్)

టెక్కలి రూరల్: స్థానిక అక్కపు వీధికి చెందిన మోనింగి శ్రీనివాసరావు(42) శనివారం తన ఇంటి సమీపంలోని రాతి బావిలో శవమై తేలాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. శ్రీనివాసరావుకు భార్య స్వాతి, ఇద్దరు పిల్లలు. మసాల పౌడర్‌ల వ్యాపారం చేస్తుండేవాడు. మూడు రోజుల క్రితం పెళ్లిరోజు రావడంతో బయటకు వెళ్దామని భార్య చెప్పింది. అందుకు ఒప్పుకోకపోవడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. మనస్థాపానికి గురైన శ్రీనివాసరావు గురువారం రాత్రి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. దీంతో కుంటుబసభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. శనివారం ఉదయం శ్రీనివాసరావు ఇంటి సమీపంలో ఉన్న బావి వద్ద వ్యక్తి మృతదేహం తేలడాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న ఎస్‌ఐ రాము బావిలో మృతదేహాన్ని బయటకు తీయించగా మృతుడు శ్రీనివాసరావుగా గుర్తించారు. శ్రీనివాసరావు తండ్రి మోనింగి ప్రభాకరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చోరీలకు యత్నించిన ఐదుగురు అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న పోలీసు అధికారి ఉల్లాస్ చంద్ర రౌత్

జయపురం: పట్టణంలో ధనవంతుల ఇళ్లను, దారిన పోయే వాహనదారులను దోచుకొనేందుకు సన్నద్ధమవుతున్న ఐదుగురు దుండగులను జయపురం పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి ఐదు పెద్ద కత్తులు, ఒక ఇనుప రాడ్డు, కారంపొడి, టార్చ్‌లైట్లు, మూడు మోటారుబైక్‌లు సీజ్ చేసినట్లు పట్టణ పోలీసు అధికారి ఉల్లాస్ చంద్ర రౌత్ శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. శుక్రవారం రాత్రి పట్టణ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ సిద్ధాంత కుమార్ బెహర నేతృత్వంలో ఏఎస్‌ఐ లు డి.పిపండా, ఎస్.బి.నాయక్, పోలీసులు మోహన పాత్రో,ఎ.నాయిక్, ఒడిశా ఆర్మడ్ పోలీసు ఎల్.ప్రధాన్,ఎస్.ముదులిలు పెట్రోలింగ్ జరుపుతున్న సమయంలో జయనగర్ సమీప భూతనాధ్ మందిరంలో కొంతమంది వ్యక్తులు దోపిడీలు, దొంగతనాలు చేసేందుకు ప్లాన్ చేస్తున్నారని వారి వద్ద మారణాయుధాలు ఉన్నట్లు విశ్వాసనీయ వర్గాల ద్వారా సమాచారం అందిందని పోలీసు అధికారి వెల్లడించారు. వెంటనే పెట్రోలింగ్ సిబ్బంది అక్కడకు చేరుకొని ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి.. వివిధ వస్తువులను స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. అరెస్టయిన వారిలో జయపురం గోపబందునగర్ వాసి శివ సున, ఒడియ మేదరి వీధికి చెందిన సునీల్ పొరజ ఉరఫ్ లల్లు, జయనగర్ వాసి సురేష్ హరిజన్, ఒడియా మేదరి వీధికి చెందిన హరి నాయిక్, ప్రసాదరావుపేట వాసి టి.మణికంఠ, జమునగుడ వాసి కార్తీక కుడ ఉన్నట్టు వివరించారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

శ్రీకాకుళం అర్బన్: ఆర్టీసీలో రిటైరైన, చనిపోయిన ఉద్యోగులకు చెల్లించాల్సిన గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఏపీపీటీడీ (ఆర్టీసీ) ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు డిమాండ్ చేశారు. శనివారం శ్రీకాకుళంలోని రెవెన్యూ భవన్‌లో ఈయూ జిల్లా అధ్యక్షుడు జి.త్రినాథ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్డు ఉద్యోగులకు వైద్యసౌకర్యాలు, ఆర్టీసీ ఆసుపత్రుల్లో మందులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 11వ పీఆర్సీ బకాయిలు, ఎన్నికల హామీ మేరకు ఐఆర్ ప్రకటించి 12వ పీఆర్సీ కమిషన్ నియమించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పి.భానుమూర్తి మాట్లాడుతూ స్త్రీశక్తి ఉచిత బస్సు పథకం విజయవంతం కావాలంటే కనీసం 3000 కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, 10 వేల పోస్టులను భర్తీ చేయాలని చెప్పారు. సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.నానాజీ, ఏపీజేఏసీ అమరావతి శ్రీకాకుళం జిల్లా కంచరాన శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి సీపాన వెంకటరమణ, జోనల్ అధ్యక్షులు కె.జే.శుభాకర్, జోనల్ కార్యదర్శి బాసూరి కృష్ణమూర్తి, కోశాధికారి జి.తాతాలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా కె.దశరథుడు (టెక్కలి డిపో), జిల్లా కార్యదర్శిగా గూనాపు త్రినాథ్ (శ్రీకాకుళం–1 డిపో), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బి.టి.వి.శ్రీనివాస్ (పలాస), చీఫ్ వైస్ ప్రెసిడెంట్‌గా బత్తిన అప్పారావు (శ్రీకాకుళం– 2 డిపో), కోశాధికారిగా పి.వి.ఆర్.లలితకుమారి (శ్రీకాకుళం –1 డిపో), జాయింట్ సెక్రటరీగా బి.మురళిమోహన్, ప్రచార కార్యదర్శిగా వై.కె.కుమార్, ఉపాధ్యక్షుడిగా ఎస్.జోగారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా డి.వనజాక్షి, ఎం.సురేష్, అసిస్టెంట్ సెక్రటరీలుగా వి.డి.రావు, సి.ఎస్.కుమార్ తదితరులు నియమితులయ్యారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఈయూ నాయకులు కె.బాబూరావు, ఎస్‌వి రమణ, కె.గోవిందరా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు



గంగమ్మ ఒడికి...

గణనాయకుడు గంగమ్మ ఒడికి చేరుకుంటున్నాడు. వినాయక నిమజ్జనోత్సవాలు మొదలైపోయాయి. శనివారం పలు విగ్రహాలను జిల్లా కేంద్రంలోని నాగావళిలో నిమజ్జనం చేశారు. ఊరంతా ఊరేగించి చెమ్మగిల్లిన కళ్లతో ఇష్టదైవానికి భక్తులు వీడ్కోలు చెబుతున్నారు.

– శ్రీకాకుళం కల్చరల్

అండర్ పాసేజ్‌లు.. అవస్థలు డబుల్!



చిక్కాలవలస వద్ద రైల్వే క్రాసింగ్ వద్ద అండర్ పాసేజ్ వద్ద నీరు

- కష్టాలు రెట్టింపయ్యాయంటున్న వాహనచోదకులు
- రైల్వే అండర్ పాసేజ్‌లలో నిలిచిపోతున్న వర్షపు నీరు
- రోజుల తరబడిన స్తంభించిపోతున్న వాహనాల రాకపోకలు
- పట్టించుకోని రైల్వే అధికారులు

నరసన్నపేట : కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్న చందంగా మారింది రైల్వే అండర్ పాసేజ్‌ల పరిస్థితి. రైల్వే క్రాసింగ్‌ల వద్ద వాహనచోదకుల నిరీక్షణకు తెరదించాలనే ఉద్దేశంతో నిర్మించిన ఈ అండర్ పాసేజ్‌లు ఇప్పుడు వాహనదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. ముఖ్యంగా వర్షాలు పడేటప్పుడు నీటితో నిండిపోయి రాకపోకలకు వీలు లేకుండా చేస్తున్నాయి.

ఇదీ పరిస్థితి..

రైల్వే క్రాసింగ్‌ల వద్ద వాహనదారుల సౌకర్యార్థం రైల్వే శాఖ ప్రతిష్టాత్మకంగా అండర్ పాసేజ్‌లు నిర్మించింది. కొన్ని గంటల వ్యవధిలోనే అండర్ పాసేజ్‌లు నిర్మించామంటూ గొప్పగా చెప్పుకున్నారు. వీటిని నిర్మించేందుకు వారి ఆలోచన ఒకలా ఉంటే క్షేత్రస్థాయిలో ఇక్కడ ప్రజలు, వాహనదారులు పడుతున్న అవస్థలు మరోలా ఉన్నాయి. అండర్ పాసేజ్‌లు నిర్మాణం పూర్తయితే కష్టాలు తొలగుతాయి అని వాహనదారులు ఆశించారు. అందుకు భిన్నంగా అవస్థలు మరింత పెరిగాయి. 'అప్పుడే బాగుండేది.. గేటు వేస్తే కొద్ది నిమిషాలు వేచి ఉండేవారం.. గేటు తీసి ఉంటే యథావిధిగా వెళ్లిపోయే వాళ్లం. ఇప్పుడలా కాదు. వర్షా కాలం వచ్చిందంటే రోజుల తరబడి అండర్ పాసేజ్‌లో నీరు నిలిచిపోయి రాకపోకలకు అవాంతరాలు ఎదురవుతున్నాయి..' అంటూ పరిసర గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చిన్న వర్షం పడినా అండర్ పాసేజ్‌ల వద్ద నీరు నాలుగైదు అడుగుల మేర నిలిచిపోతోంది. దీంతో వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. 15 రోజుల క్రితం పడ్డ వర్షానికి నాలుగు రోజులు రాకపోకలు నిలిచిపోగా వారం క్రితం పడ్డ వర్షానికి మళ్లీ పరిస్థితి మొదటికొచ్చింది. అండర్‌పాసేజ్‌ల్లో చేరిన నీరు తొలగించేందుకు, నీరు చేరకుండా ఉండేందుకు రైల్వే శాఖ చేపట్టిన చర్యలు అంతంత మాత్రంగానే ఉన్నాయి.



దాసరివానిపేట రైల్వేక్రాసింగ్ వద్ద నీటిలో ద్విచక్ర వాహనదారుడి ఇబ్బందులు

నాలుగు అడుగుల మేర నీరు..

నరసన్నపేట మండలంలో ఆర్అండ్‌బీ రహదారిపై నడగాం, చిక్కాలవలస, కంబకాయల వద్ద, పంచాయతీరాజ్ రహదారిపై దాసరివానిపేట వద్ద అండర్ పాసేజ్‌లు నిర్మించారు. నడగాం, దాసరివానిపేట, చిక్కాలవలసల వద్ద పరిస్థితి దారుణంగా ఉంది. వర్షం నీరు నాలుగైదు అడుగుల మేర నిలిచిపోతోంది. దీంతో రోజుల తరబడి రాకపోకలు స్తంభించిపోతున్నాయి. ఇప్పటికైనా రైల్వే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. దాసరివానిపేట రైల్వే క్రాసింగ్ వద్ద నిర్మించిన అండర్ పాసేజ్ అసంపూర్తిగా ఉంది. పైన రేకులు(రూఫ్) వేయలేదు. దీనిని నిర్మించే ముందు గ్రామస్తులకు రైల్వే శాఖ పలు హామీలు ఇచ్చింది. దాసరివానిపేట నుంచి ఉర్లాం రైల్వే స్టేషన్ వరకూ రోడ్డు వేస్తామని, పోలాకి చానల్‌కు డ్రైన్ నిర్మించి అండర్ పాసేజ్‌లో నీరు లేకుండా చేస్తామని చెప్పినా కార్యరూపం దాల్చలేదు.

ఇవేం అండర్ పాసేజ్‌లు..



అండర్ పాసేజ్‌లు ఎవరి కోసం నిర్మించారో అర్థం కావడం లేదు. రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన వీటి వల్ల కష్టాలు రెట్టింపయ్యాయి. వర్షం పడిన ప్రతిసారి రోజుల తరబడి చిక్కాలవలస వద్ద రాకపోకలు నిలిచిపోతున్నాయి. తప్పని పరిస్థితుల్లో వాహనాలను రైల్వే ట్రాక్ పైనుంచే తీసుకెళ్లాల్సి వస్తోంది. రైల్వే అధికారులు పట్టించుకోవడం లేదు.

– ఎం. లక్ష్మునాయుడు, చిక్కాలవలస

అధికారులు స్పందించాలి..



వర్షం పడిన ప్రతిసారీ ఇబ్బందులు పడుతున్నాం . వాహనాలు నడపలేకపోతున్నాం. ఇరువైపులా రాకపోకలు నిలిచిపోతున్నాయి. అయినా రైల్వే శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రజలను ఇలా కష్టాలకు వదిలేయడం అన్యాయం. మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించి రైల్వే అధికారులతో మాట్లాడి నీరు నిల్వ లేకుండా చూడాలి.

– కింతలి విశ్వనాథం, దాసరివానిపేట

క్లుప్తంగా

తపాలా శాఖలో జాతీయ స్పోర్ట్స్ డే వేడుకలు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న తపాలా శాఖ ఉద్యోగులు

విజయనగరం టౌన్: జాతీయ స్పోర్ట్స్ డే వేడుకలను పురస్కరించుకుని హెడ్ పోస్టాఫీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల ఆవశ్యకతను వివరిస్తూ మహారాజా హైస్కూల్‌లో 279 మంది విద్యార్థులతో ప్లెడ్జ్ నిర్వహించారు. ఆటలు, ఆరోగ్యం, ఆవశ్యకత అనే అంశంపై 35 మంది విద్యార్థులకు డిబేట్ నిర్వహించి, విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. హెడ్ పోస్టాఫీసులో ఉద్యోగులకు చెస్, కేరమ్స్, టగ్ ఆఫ్ వార్ పోటీలను పోస్టల్ సూపరింటెండెంట్ కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్పోర్ట్స్ కోటా ద్వారా ఉద్యోగం సాధించిన ఉద్యోగులను సత్కరించారు. 31వ తేదీన ఆదివారం హెడ్ పోస్టాఫీస్ నుంచి కోట, మూడు లాంతర్లు, గంటస్తంభం, మీదుగా సైకిల్ ర్యాలీ ఉంటుందన్నారు.

చేపల వేటకు వెళ్లిన వ్యక్తి గల్లంతు



చెరువులో గాలింపు చర్యలు చేపడుతున్న రెస్క్యూ బృందం

పార్వతీపురం రూరల్: మండలంలోని వెలగవలస సమీపంలో బడిదేవరమ్మ చెరువులో శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో చేపల వేట నిమిత్తం ఎస్.ములగ గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు వెళ్లగా మొదట వల విసిరి చెరువులో దిగిన పాడి బంగారిదొర(45) ఈత రాక ప్రమాదవశాత్తు మునిగిపోయాడు. తమకు అందిన సమాచారం మేరకు రెస్క్యూ బృందం ద్వారా చెరువులో గాలింపు చర్యలు చేపట్టినట్టు పార్వతీపురం రూరల్ ఎస్ఐ బి.సంతోషికుమారి తెలిపారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయన్నారు. మరో వైపు జేసీబీ సాయంతో చెరువుకు గండి కొట్టించి నీటిని మళ్లింపు చేస్తున్నట్టు తెలిపారు.

వివాహిత ఆత్మహత్య



ఆసుపత్రిలో లెంక లావణ్య మృతదేహం

నెల్లిమర్ల రూరల్: మండలంలోని జోగిరాజుపేట గ్రామంలో వివాహిత చీమల మందు సేవించి శనివారం ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనపై ఎస్ఐ గణేష్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన లెంక లావణ్య(25) గత కొంత కాలంగా కడుపు నొప్పి సమస్యతో బాధపడుతుంది. ఎన్ని మందులు వాడినా తగ్గకపోవడంతో మనస్తాపానికి గురై శనివారం ఉదయం ఇంట్లో ఉన్న చీమల మందును నీటిలో కలిపి సేవించింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నెల్లిమర్ల మిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ లావణ్య మృతి చెందింది. మృతురాలికి భర్త జనార్దనరావు, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతురాలి తండ్రి ఆదినారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ గణేష్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మద్యం బాటిళ్ల పట్టివేత

మెంటాడ : చింతాడవలస గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నారన్న సమాచారం మేరకు ఎస్ఐ కె.సీతారాం తన సిబ్బందితో కలిసి శనివారం దాడి చేశారు. గ్రామంలో ఒక వ్యక్తి తన ఇంట్లో 21 మద్యం బాటిళ్లతో పట్టుబడ్డాడని, ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలిస్తామని ఎస్ఐ సీతారాం తెలిపారు.

ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు

శృంగవరపుకోట : మండలంలోని స్వప్నలోక్ లేఔట్‌లో ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్న బంక రమేష్‌పై కేసు నమోదు చేసినట్టు ఎస్.కోట సీఐ నారాయణమూర్తి చెప్పారు. ఈ నెల 25న లేఔట్లో పని చేస్తున్న సమయంలో ట్రాక్టర్ డ్రైవర్ బంక రమేష్ తన ట్రాక్టర్ వెనకనున్న రొటవేటర్లో రాయి చిక్కుకుంది తీయమని అక్కడే కూలీగా పని చేస్తున్న మునగపాక అప్పారావును కోరాడు. అప్పారావు ట్రాక్టర్ వెనక్కి వెళ్లి రాయి తీసే ప్రయత్నంలో ఉండగా రమేష్ నిర్లక్ష్యంగా ట్రాక్టర్ స్టార్ట్ చేయటంతో అప్పారావు ఎడమ చేయి మండ పూర్తిగా విరిగియింది. క్షతగాత్రుడిని లేఔట్‌లో పనిచేస్తున్న సిబ్బంది విశాఖలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో జాయిన్ చేశారు. బాధితుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

భోజన బిల్లులు చెల్లించండి

పార్వతీపురం టౌన్: జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనానికి సంబంధించిన పెండింగ్ బిల్లులను తక్షణమే నిర్వాహకులకు చెల్లించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్‌కుమార్, తాడంగి సాయిబాబు డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి బకాయిల చెల్లింపులు చేయాలని కోరారు. అలాగే ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పీడీలు లేని కళాశాలలకు వ్యాయామ అధ్యాపకులను నియమించాలని డిమాండ్ చేశారు.

పేరుకే రేషన్ పంపిణీ..!

- పంపిణీలో కనుమరుగైన కందిపప్పు
- ఇచ్చిన కాస్త పంచదారలో నాణ్యత లోపం
- ఇచ్చిన రెండు సరకులకు కిలోమీటర్ల మేర శ్రమభారం
- జిల్లాలో 2,76,873 మంది లబ్ధిదారులు
- రేషన్ దుకాణాలు 477- గిరిజన ప్రాంతాల్లో 101



రేషన్ షాపుల వద్ద నిరీక్షిస్తున్న లబ్ధిదారులు (ఫైల్)





భుజాలపై బియ్యం మూటను మోసుకు వెళ్తున్న గిరిజనులు (ఫైల్)



నాణ్యతా లోపంతో గోధుమ రంగులో ఉన్న పంచదార

పార్వతీపురం రూరల్: ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా కేవలం బియ్యం మాత్రమే పంపిణీ చేస్తూ లబ్ధిదారుల నుంచి ఎప్పటిలాగే అరకేజీ పంచదారకు రూ.17లు తీసుకుంటూ కేవలం ఈ రెండు సరుకులను మాత్రమే తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ చేస్తుంది. జిల్లాలో 2,76,873 మంది లబ్ధిదారుల ఉండగా గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎండీయూ వాహనాల ద్వారా గడప దాటకుండా లబ్ధిదారులకు బియ్యం, కందిపప్పు, పంచదారలతో పాటు సీజనల్‌గా గోధుమ పిండి, రాగులను పంపిణీ చేసేది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎండీయూ వాహనాల ద్వారా పంపిణీ చేసే వ్యవస్థను రద్దు చేస్తూ జిల్లా వ్యాప్తంగా 578 రేషన్ దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ చేస్తుంది. అయితే కేవలం రెండు సరుకుల పంపిణీకే ఈ రేషన్ దుకాణాలు నోచుకుంటున్నాయి. ఈ క్రమంలో పేరుకే ప్రభుత్వ రేషన్ సరుకుల పంపిణీ వ్యవస్థ అన్నట్టు లబ్ధిదారుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ రెండు సరుకులకే గ్రామీణ ప్రాంతాల్లో, గిరిజన ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో సైతం లబ్ధిదారులు కిలోమీటర్ల మేర దూరంగా ఉన్న వారికి సంబంధించిన రేషన్ దుకాణాలకు వెళ్లేందుకు అవస్థలు పడుతూ ఆ రోజు వారి పనులు పక్కన పెట్టి ఆటోలకు లేదా బండిలో పెట్రోల్ పోసుకొని లేదా తలపై బరువులు మోస్తూ శ్రమించాల్సి వస్తుంది. ఈ క్రమంలోనే కనీసం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కందిపప్పుకు కూడా పంపిణీ చేయక పోవడంతో లబ్ధిదారులు కూటమి ప్రభుత్వంపై మరింత అసహనం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపుగా 14 నెలలు కాలం గడుస్తున్నా పండగలకు ఇస్తామన్న కానుకల పంపిణీ విషయమై కూడా ఊసే లేకుండా వ్యవహరిస్తుంది.

కందిపప్పు కనుమరుగు, పంచదారలో నాణ్యత లోపం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కందిపప్పు రేషన్ ద్వారా పంపిణీని నిలిపివేసింది. ఏ ప్రభుత్వంలోనైనా రేషన్ పంపిణీ ద్వారా నాణ్యత గల సరుకులు మార్కెట్‌లో కన్నా అతి తక్కువ ధరకే అందుతాయన్న ఆశతో లబ్ధిదారులు ఆశిస్తారు. అయితే ఈ ప్రభుత్వంలో ఆ ఆశలన్నీ నిరాశై కేవలం బియ్యం పంపిణీకే పరిమితమయ్యాయి. ఇచ్చిన అరకేజీ పంచదార కూడా నాణ్యత లేకుండా తెల్లగా ఉండాల్సిన పంచదార కాస్త ముదురు గోధుమ రంగులో ఉంటూ దుర్వాసన వస్తూ పంచదార కాస్త చిన్న తడిపదునుతో ఉంటుంది.

కిలోమీటర్ల మేర శ్రమభారం

ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేస్తూ ప్రజలకు గత ప్రభుత్వం సేవలందిస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ సేవలను కాస్తా కక్షపూరితంగా నిలిపివేసి ప్రజలను అవస్థలకు గురి చేస్తుంది. ఇచ్చిన బియ్యం, పంచదారకు లబ్ధిదారులకు సంబంధించిన రేషన్ షాపులకు వెళ్లేందుకు కిలోమీటర్ల మేర దూరం ఉండడంతో అవస్థలు పడుతూ తిరుగు ప్రయాణంలో తమ నెత్తిపై బాబు ఇలా బరువు భారాన్ని వేశారా అంటూ బియ్యం మూటలను మోసుకుంటూ ఇళ్లకు బయలు దేరుతున్నారు. గిరిజన ప్రాంతాల్లో అయితే మరింత దయనీయ పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లా వ్యాప్తంగా ఉన్న గిరిజన ప్రాంతాలకు సమీపంలో ఉన్న 101 రేషన్ షాపుల ద్వారా సరుకులు తీసుకొనేందుకు వచ్చి కిలోమీటర్ల మేర ఇచ్చిన బియ్యాన్నే బ్రతుకు జీవుడా అంటూ అవస్థలు పడుతూ మోసుకువెళ్తున్నారు. పట్టణాల్లో అయితే ఆటో చార్జీలు వెచ్చిస్తున్న లబ్ధిదారులు ప్రభుత్వం ఇచ్చిన రేషన్ సరుకుల కంటే చార్జీలే ఎక్కువ అవుతున్నాయంటూ ప్రభుత్వం తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్రమంలో రేషన్ దుకాణాల వద్ద కాస్త క్యూ ఉన్నా లేదా సర్వర్ పని చేయకున్నా నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితులు, సందర్భాలు ఉన్నాయి.

సమస్యలు ఉంటే పరిష్కరిస్తాం..



రేషన్ షాపుల ద్వారా లబ్ధిదారులకు ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తెస్తే తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. కందిపప్పు పంపిణీకి సంబంధించి ప్రభుత్వానికి నివేదికలు అందించాం. ప్రభుత్వం నుంచి సరఫరాకు సంబంధించిన అనుమతులు వస్తే కందిపప్పు పంపిణీ జరుగుతుంది. పంచదార ఎక్కడైనా నాణ్యత లేకుంటే మా దృష్టికి వచ్చిన వెంటనే పరిశీలించి నాణ్యత లోపం రుజువైతే పంచదారను మార్చి పంపిణీ చేస్తాం. వచ్చే నెలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడో విడతలో రేషన్ స్మార్ట్‌కార్డులు పంపిణీ ఉంటుంది.

– కె.శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి, పార్వతీపురం మన్యం జిల్లా

మొబైల్ రికవరీ మేళాలో 206 సెల్‌ఫోన్ల అప్పగింత

- సెల్‌ఫోన్ పోగొట్టుకుంటే తక్షణమే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలి
- ఎస్పీ ఎస్‌వీ మాధవ్‌రెడ్డి





పోగొట్టుకున్న వారికి సెల్‌ఫోన్‌ను అందజేస్తున్న ఎస్పీ ఎస్‌వీ మాధవ్‌రెడ్డి, (ఇన్‌సెట్లో) రికవరీ చేసిన 206 సెల్‌ఫోన్లు

పార్వతీపురం రూరల్: పోగొట్టుకున్న, దొంగలించబడిన దాదాపు రూ.42లక్షల విలువైన 206 సెల్‌ఫోన్లను బాధితులకు అందజేశామని ఎస్పీ ఎస్‌వీ మాధవ్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా పోలీసు శాఖ కార్యాలయంలో మొబైల్ రికవరీ మేళా కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేసి వివిధ కోణాల్లో సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు సెల్‌ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా తమ సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న లేదా దొంగలించబడిన తక్షణమే వారు సంబంధిత పోలీసుస్టేషన్లకు వెళ్లి ఫిర్యాదు చేయాలన్నారు. అలా అయితే సీఈఐఆర్ అనే పబ్లిక్ వెబ్‌సైట్‌లో ఆలస్యం లేకుండా లాకింగ్ అభ్యర్థన ద్వారా రిజిస్టర్ చేసుకున్నట్‌లెతై ఆ ఫిర్యాదు ఆధారంగా ఫోను ఐఎంఈఐ నంబరుతో బ్లాక్ చేసిన తరువాత ఆ రిక్వెస్ట్ ద్వారా మొబైల్‌ను ట్రాక్ చేసి సెల్‌ఫోన్ రికవరీ అయిన తరువాత అన్‌లాక్ చేసి పోగొట్టుకున్న వ్యక్తులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ మేరకు ఈ ఏడాదిలో గత 8 నెలల వ్యవధిలో పోగొట్టుకున్న 206 సెల్‌ఫోన్లను రికవరి చేశామన్నారు. ఇప్పటికే వచ్చిన 1200 ఫిర్యాదులలో గతంలో 500 సెల్‌ఫోన్లు బాధితులకు అప్పగించగా మరో 206 సెల్‌ఫోన్లను పోగొట్టుకున్న వారికి ఇప్పుడు అప్పగించామన్నారు. మేళాలో పార్వతీపురం సబ్ డివిజన్ ఏఎస్పీ అంకితా సురానా, పాలకొండ సబ్ డివిజన్ డీఎస్పీ రాంబాబు, ఏఆర్ డీఎస్పీ థామస్ రెడ్డి, సోషల్ మీడియా, సైబర్ సెల్‌సీఐ శ్రీనివాసరావు, ఎస్‌బీ సీఐ రంగనాథం, సీసీ ఎస్ సీఐ అప్పారావు, డీసీఆర్‌బీ సీఐ ఆదాం, ఏఆర్ ఆర్ఐ నాయుడు, సోషల్ మీడియా సెల్ ఎస్ఐ రవీంద్రరాజు, ఆర్ఎస్ఐలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సారాను అరికడదాం..: కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, ఎస్పీ ఎస్‌వీ మాధవ్‌రెడ్డి

పార్వతీపురం రూరల్: సారాను అరికట్టి కుటుంబాలను కాపాడుదామని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ పిలుపునిచ్చారు. మత్తు మాదకద్రవ్యాల నియంత్రణపై జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని శనివారం తన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సారాతో యువత కూడా అనారోగ్యం పాలవుతున్నారని, ఈ మేరకు వారిలో పనిచేసే శక్తి తగ్గి ప్రాణాలు కోల్పోయి కుటుంబాలు ఆర్థికంగా చిన్నాభిన్నం అవుతున్నాయన్నారు. ఈ మేరకు మత్తు మాదక ద్రవ్యాల రవాణా, విక్రయం, సరఫరా చేసే వారికి విధిగా శిక్షలు పడేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. అటవీ ప్రాంతం గుండా, బస్సులు ఇతర వాహనాల ద్వారా అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘాను ఉంచాలన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వలన కలిగే చెడు ప్రభావాలపై విద్యా సంస్థల్లో, గ్రామ స్థాయిల్లో విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ మేరకు సమావేశంలో పాల్గొన్న ఎస్పీ ఎస్‌వీ మాధవ్‌రెడ్డి పోలీసు శాఖా పరమైన తీసుకున్న చర్యలను వివరించారు. కార్యక్రమంలో ఏఎస్పీ అంకితా సురానా, డీఎస్పీ ఎం.రాంబాబు, జిల్లా రవాణా అధికారి పి.దుర్గాప్రసాద్, జిల్లా డ్రగ్స్ కంట్రోల్ అధికారి ఆశాషేక్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లారీ బోల్తా



బోల్తా పడిన లారీ

గుమ్మలక్ష్మీపురం: విశాఖపట్నం నుంచి పశ్చిమ బెంగాల్‌కు హైడ్రో క్లోరైడ్ ఆమ్లం(రసాయం)తో ఒడిశా వైపు నుంచి వెళ్లేందుకు వస్తున్న లారీ శనివారం గుమ్మలక్ష్మీపురం మండలం పి ఆమిటి జంక్షన్ సమీంలోని ప్రధాన రహదారి పక్కనే అదుపు తప్పి బోల్తా పడింది. అయితే ట్యాంకు నుంచి ఆ రసాయనం లీక్ కాకపోవడంతో ఎటువంటి నష్టం జరగలేదు. ఈ ప్రమాదంలో కొద్దిపాటి గాయాలతో డ్రైవర్, క్లీనర్ బయటపడ్డారు. సమాచారం తెలుసుకున్న ఎల్విన్‌పేట ఎస్ఐ బి.శివప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకొన్నారు. బోల్తా పడిన లారీలో రసాయనం ఉండడంతో ఎటువంటి ప్రమాదం జరగకుండా వాహనదారులు స్థానికులు జాగ్రత్తలు తీసుకున్నారు.

కౌన్సిల్‌లో ఆమోదాలే తప్ప అభివృద్ధి లేదు..

- పనులు జరిగేలా మంత్రి చొరవ చూపాలి
- ఏరియా ఆసుపత్రి రింగ్ రోడ్డుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి
- లంచాలు ఇస్తేనే టౌన్ ప్లానింగ్ అధికారులు పనులు చేస్తారా?
- కౌన్సిల్ సమావేశంలో సభ్యులు గరం గరం



అధికారులను నిలదీస్తున్న కౌన్సిలర్లు

సాలూరు: మున్సిపాలిటీలో రూ.2 కోట్ల అప్పు డబ్బులు మంజూరై నెలలు దాటుతున్నా, ఆ డబ్బులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు ఇంకెప్పుడు ప్రారంభిస్తారని, ఆ అప్పులకు వడ్డీలు పెరిగిపోతున్నాయని కౌన్సిలర్లు గిరి రఘు, వంగపండు అప్పలనాయుడు, రాపాక మాధవరావు, సింగారపు ఈశ్వరరావు, వెంకటరమణ, బలబద్రుని శ్రీనివాసరావు తదితరులు అధికారులను నిలదీశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ అధ్యక్షతన కమిషనర్ రత్నాకర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మున్సిపల్ సర్వసభ్య సమావేశం వాడీవేడిగా జరిగింది. శ్యామలాంబ పండగకు ముందు రూ.2 కోట్ల అప్పు డబ్బులతో అభివృద్ధి పనులు చేపడతామని తెలిపి, నాడు కౌన్సిల్‌లో పెట్టగా తామంతా ఆమోదించామని గుర్తు చేశారు. పనులకు ఆమోదం తెలిపినా ఆ పనులు చేపట్టలేక తిరిగి ఆ పనులకు కౌన్సిల్ ఆమోదించలేదంటూ.. అధికార పార్టీ నేతలు అసత్యాలు చెప్పారన్నారు. పండగకు ముందు కౌన్సిల్ ఆమోదించిన ఈ పనులకు ఇంకెప్పుడు చేపడతారని, పనులు ఆమోదమే తప్ప పనులు చేపడుతున్న దాఖలాలు లేవని కౌన్సిలర్లు మండిపడ్డారు. మంజూరు చేసిన పనులకు కాంట్రాక్టర్‌లు చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వంద పడకల ఆసుపత్రి వద్ద అప్రోచ్ రోడ్డుతో కూడిన రింగ్‌రోడ్డు కోసం సుమారు 30 లక్షల రుపాయిల జనరల్ ఫండ్ నుంచి నిధుల నుంచి కేటాయింపు చేయాలని మంత్రి సంధ్యారాణి సూచించారని అధికారులు అజెండాలో పెట్టగా దానిని కౌన్సిలర్లు వ్యతిరేకించారు. ఇప్పటికే మున్సిపాలిటిలో ఉద్యోగులు, సిబ్బందికి జీతాలు ఇవ్వడానికే మున్సిపాలిటిలో డబ్బులు లేకపోవడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. కావున మున్సిపాలిటీ ఆర్థిక పరిస్థితిని మంత్రి దృష్టికి తీసుకువెళ్లి రింగురోడ్డు కోసం ఆమె ప్రత్యేక గ్రాంటును ప్రభుత్వం నుంచి తీసుకురావాలని కోరాలన్నారు. కౌన్సిల్‌లో ఆమోదాలే తప్ప అభివృద్ధి పనులు జరగడం లేదని మండిపడ్డారు. మంత్రి చొరవ చూపి కాంట్రాక్టర్‌లకు బిల్లులు చెల్లింపులు జరిగేలా తద్వారా పట్టణంలో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చర్చిసెంటర్ వద్ద కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం టేబుల్ అజెండాలో పెట్టడాన్ని వైస్‌చైర్మన్ వంగపండు అప్పలనాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టౌన్ ప్లానింగ్ అధికారులు తీరు బాగోలేదని, లంచాలు ఇస్తేగాని పనులు జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అజెండాలో పలు అంశాలపై వాడీవేడిగా చర్చించారు. సమావేశంలో కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గల్లంతైన గిరిజన మత్స్యకారుడి మృతదేహం లభ్యం



వెలికితీసిన గిరిజన మత్స్యకారుడు బాలరాజు మతదేహం



తన పిల్లలతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న మృతుడు భార్య బుజ్జి

పాచిపెంట : మండలంలోని కోడికాళ్ళవలస గ్రామానికి చెందిన గిరిజన మత్స్యకారుడు జన్ని బాలరాజు(37) చేపల వేటకు వెళ్లి ఈ నెల 27వ తేదీన గల్లంతైన విషయం పాఠకులకు తెలిసిందే. అయితే స్థానిక ఎస్ఐ వెంకట్ సురేష్ నేతత్వంలో నాలుగు రోజులుగా గజ ఈతగాళ్లు, ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టగా, శనివారం ఉదయం 8 గంటల సమయంలో బాలరాజు మృతదేహం లభ్యమైంది. మృతదేహానికి శవపంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం సాలూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

క్షేమంగా ఉండి ఉంటాడని ఆశ పడ్డాను..

గల్లంతై మూడు రోజులుగా భర్త ఆచూకీ లభ్యం కాకపోవడంతో ఎక్కడో ఒకచోట తన భర్త క్షేమంగా ఉండి ఉంటాడనే చిన్న ఆశతో ఉండే భార్య బుజ్జి భర్త మృతదేహాన్ని చూసి కన్నీరు మున్నీరుగా విలపించింది. ఈ సంఘటన స్థానికంగా కలచివేసింది.

ఆటో కార్మికుల ఆందోళన



స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఆటో కార్మికులు, సీఐటీయూ నాయకుల ఆందోళన

పార్వతీపురం టౌన్: ఉచిత బస్సు పథకం వల్ల నష్టపోతున్న ఆటో కార్మికులను ఆదుకోవాలని ఈ మేరకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక టీడీపీ నేతకు వినతిపత్రాన్ని శనివారం అందజేశారు. ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో టీడీపీ నేతకు వినతిపత్రం అందజేశారు. ఆటో కార్మికుల ఉపాధి దెబ్బ తినకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొనేలా కృషి చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన వాహనమిత్ర తరహా పథకాన్ని రూపొందించి ఏడాది రూ.25వేలు పరిహారం చెల్లించాలని, ప్రతీ నెల ఆటో కార్మికులకు పింఛన్ చెల్లించాలని ఆటో ట్యాక్సీలపై తీసుకున్న రుణాలపై మాఫీ విధించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బీవీ రమణ, కోశాధికారి జి.వెంకటరమణ, పట్టణ కన్వీనర్ సూరిబాబు, ఆటో యూనియన్ నాయకులు చిన్న, నాగభూషణరావు శంకరరావు, సింహాచలం, రవికుమార్ తదితరులున్నారు.

పిడుగు పాటుకు మహిళా రైతు మృతి



మృతి చెందిన మహిళా రైతు ఈశ్వరమ్మ

లక్కవరపుకోట : మండలంలోని గేదులవానిపాలెం పంచాయతీ శివారు వేచలపువానిపాలెం గ్రామానికి చెందిన మహిళా రైతు నెక్కల ఈశ్వరమ్మ(36) పిడుగు పాటుకు గురై శనివారం మృతి చెందింది. దీనికి సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాలు.. మృతురాలు ఈశ్వరమ్మ గ్రామానికి సమీపంలో గల పంట పొలంలో వరి గాబు తీత పనులో ఉండగా మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో వర్షం ప్రారంభమైంది. ఈ క్రమంలో పడిన పిడుగుకు ఈశ్వరమ్మ పొలంలోనే పడిపోవడంతో సమీపంలో వ్యవసాయ పనులు నిర్వహిస్తున్న రైతులు గుర్తించి వెంటనే ఎస్.కోట సీహెచ్‌సీకి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. కాగా మృతురాలికి భర్త, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఈశ్వరమ్మ మృతితో కుటుండ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

యువకుడిని కత్తితో పొడిచిన వ్యక్తి అరెస్ట్



విలేకరులకు వివరాలు వెల్లడిస్తున్న సీఐ రామకృష్ణ

మక్కువ: మండలంలోని దేవరశిర్లాం పంచాయతీ లోవరఖండి గ్రామానికి చెందిన ఓ యువకుడిని కత్తితో పొడిచిన వ్యక్తిని శనివారం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సాలూరు రూరల్ సీఐ పి.రామకృష్ణ విలేకరులతో శనివారం మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. లోవరఖండి గ్రామానికి చెందిన సాగరపు దమయంతి మేనల్లులు మహేశ్, కిశోర్ వినాయక చవితి పండగకు జగన్నాథపురం గ్రామం నుంచి లోవరఖండి చేరుకున్నారు. సాయంత్రం లోవరఖండిలో వాలీబాల్ ఆటను మహేశ్, కిశోర్‌లు ఆడుతుండగా, అదే గ్రామానికి చెందిన సాగరపు శివందొర అలియాస్ ఆదినారాయణ బెట్టింగ్ కట్టి నాతో వాలీబాల్ ఆడాలంటూ, మహేశ్, కిశోర్‌ల వైపు చక్కరగుత్తి (ధాన్యం నాణ్యత చూసే పరికరం) చూపిస్తూ బెదిరించాడు. దీంతో వీరి మధ్య చిన్నపాటి వివాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో శివందొరకు చిన్నపాటి గాయాలయ్యాయి. అంతేకాకుండా అప్పటికే రెండు కుటుంబాల మధ్య వివాదం చోటుచేసుకుంది. సాగరపు దమయంతికి ఐదు ఆవులు ఉన్నాయి. శివందొర గ్రామంలో మొక్కలు పెంచుతున్నాడు. దమయంతికి చెందిన ఆవులు మొక్కలను మున్ముందు తినేస్తాయంటూ, దానివలన నష్టం జరిగే అవకాశముందని శివందొర ముందుగానే ఊహించుకొని, దమయంతి కుటుంబంతో గొడవపడ్డాడు. తనను, నా భార్య హేమలతను తరుచూ ఎందుకు తిడుతున్నారంటూ, ఇంటిలో ఉన్న చక్కరగుత్తి పట్టుకొని, దమయంతి పైకి శివందొర వెళ్తుండగా, ఇంటి మేడపై పిల్లలతో ఆడుకుంటున్న కార్తీక్ కిందకు దిగి అడ్డుకోబోతుండగా కత్తిపోటుకు గురై మృతి చెందినట్టు సీఐ తెలిపారు. నిందితుడు శివందొరను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్టు సీఐ తెలిపారు. సీఐ వెంట ఎస్ఐ మామిడి వెంకటరమణ ఉన్నారు.

విజయనగర కీర్తిని పెంచేలా పైడితల్లి పండగ

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్



సిరిమాను జాతర ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తదితరులు

విజయనగరం టౌన్: శ్రీపైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు విజయనగరం కీర్తిని పెంచేలా నిర్వహించాలని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. అక్టోబరు 6, 7 తేదీల్లో నిర్వహించే ఉత్సవం ఆహ్లాదకర వాతావరణంలో చేసుకోవాలని, గతేడాది కంటే గొప్పగా నిర్వహించాలన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ బిఆర్.అంబేడ్కర్‌తో కలిసి పైడితల్లి అమ్మవారి జాతర ఉత్సవాలపై శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉత్సవాలకు వారం రోజుల ముందు నుంచే నగరమంతా విద్యుత్ కాంతులతో అలంకరించాలని, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సిరిమాను ఊరేగింపు 3 గంటలకే మొదలు పెట్టాలని, ఐదు గంటలకు ముగించేయాలన్నారు. కలెక్టర్ డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ మాట్లాడుతూ శాఖల వారీగా ఎవరెవరు ఏఏ పనులు చేయాలో ఆదేశించారు. సాధారణ దర్శనాలకు ఇబ్బంది కలగకుండా విఐపీ దర్శనాలను ఏర్పాటు చేయాలని దేవాలయ అధికారులకు ఆదేశించారు. కంట్రోల్ రూం, మెడికల్ క్యాంప్, 108 వాహనం కూడా ఏర్పాటు చేయాలన్నారు. మూడు రోజుల ముందు నుంచే పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలని, తాగునీటి సరఫరా చేయాలని, ఆయా అధికారులకు సూచించారు. రథం ఫిట్‌నెస్‌ను అటవీశాఖ అధికారులు తనిఖీ చేయాలని, ఆర్‌డీవో అటవీ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. తెప్పోత్సవం దగ్గర గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని మత్స్యశాఖ అధికారులకు ఆదేశించారు. విజయనగరం ఉత్సవాలపై సంయుక్త కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కమిటీని వేసి ఉత్సవాలను ఏ విధంగా నిర్వహించాలో తదుపరి నిర్ణయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఉత్సవాల కోసం ప్రభుత్వం రూ.50 లక్షలు కేటాయించిందని, నిధుల విడుదల కోసం డీవో లేఖ రాయడం జరిగిందన్నారు. విజయనగరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి మాట్లాడుతూ సమన్వయంతో పనిచేసి పండగను విజయవంతం చేయాలని తెలిపారు. ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవాల కోసం రెండువేల మంది పోలీసులను నియమిస్తామన్నారు. అనంతరం పైడితల్లి అమ్మవారి సిరిమాను ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌లను ఆవిష్కరించారు. సమావేశంలో జేసీ సేతుమాధవన్, డీఆర్‌వో శ్రీనివాసమూర్తి, డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ, దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ కె.శిరీష, సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.